# జేఎన్‌టీయూలో మిగిలిన సీట్ల భర్తీకి 26 నుంచి స్పాట్ ప్రవేశాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ హెచ్ అనుబంధ కళాశాలల్లో మిగిలిపోయిన ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి ఈ నెల 26 నుంచి స్పాట్ ప్రవేశాలు నిర్వహించేందుకు శనివారం నోటిఫికేషన్ విడుదల చేశారు. వర్సిటీ క్యాంపస్‌తో సహా మొత్తం 8 కళాశాలల్లో 978 సీట్లు మిగిలిపోయాయని వర్సిటీ ప్రవేశాల విభాగం డైరెక్టర్ డా. బి. బాలునాయక్ తెలిపారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో 23 సీట్లు ఖాళీ ఉండగా.. మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో అత్యధికంగా 13 సీట్లు మిగిలిపోయాయి. 26న జేఎన్‌టీయూ క్యాంపస్, సుల్తాన్‌పూర్.. 28న జగిత్యాల, మంథని.. 29న వనపర్తి, రాజన్న సిరిసిల్ల, పాలేరు, మహబూబాబాద్ కళాశాలల్లో ప్రవేశాలకు వర్సిటీ ప్రవేశాల విభాగంలో కౌన్సెలింగ్ జరుగుతుందని, ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

# జర్మన్ ఎంఓయూ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): జర్మన్ ఎంఓయూ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని జేఎన్‌టీయూ వర్సిటీ అడ్మిషన్ల విభాగం డైరెక్టర్ బాలునాయక్ తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి 4 వరకు ఎంఓయూ కోర్సుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాలకు జేఎన్‌టీయూ వెబ్‌సైట్ లేదా వర్సిటీ అడ్మిషన్ల విభాగం అధికారులను సంప్రదించాలని సూచించారు.

# 26 నుంచి జేఎన్‌టీయూలో స్పాట్ అడ్మిషన్స్

బాలానగర్: జేఎన్‌టీయూ పరిధిలోని ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో భర్తీ కాకుండా మిగిలిన ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరం బీటెక్ సీట్లకు ఈ నెల 26 నుంచి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు అడ్మిషన్ విభాగం డైరెక్టర్ బాలు నాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని వర్సిటీ అడ్మిషన్స్ కార్యాలయంలో ఈ 29వ తేదీ వరకు అడ్మిషన్స్ పొందవచ్చన్నారు. 978 సీట్లను స్పాట్ అడ్మిషన్స్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో ఉతీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు సైతం హాజరు కావచ్చని తెలిపారు.